
# ఎత్తుకు పై ఎత్తు

## లోక విమెన్స్ లిబ్ జిందాబాద్



జి. లలిత

భానుమూర్తి అద్దంలో చూసుకుంటూ నవ్వుకున్నాడు. ఆ అమ్మాయిలు ఈ

రోజూ వస్తారు. ఈ రోజూ అల్లరి చెయ్యా వచ్చు. ఎలాగైనా ఆ తెల్లటి పొడుగైప

అమ్మాయిని వెనక్కి తిరిగేలా చెయ్యగలిగితే చాలు. ఈ రోజు ఫ్రీ సినిమా స్నేహితుల ఖర్చుతో.

*   *   *

సుధ అద్దంలో చూసుకుని మొహాన్ని నిశ్చలంగా తీక్షణంగా మార్చింది. ఆ కుర్రాడికి ఎలాగైనా బుద్ధి చెప్పాలి రోజు. తన ఫ్రెండ్సు ఛాలెంజి చేస్తున్నారు. ఎలాంటి అబ్బాయికైనా సింహస్వప్నం లాంటి దాన్ని యితన్నేమీ చెయ్యలేనూ? అంటూ.

*   *   *

వారం రోజుల్నించి ఇదే వరస! అమ్మాయిల్ని ఇసకలోకి దిగనిచ్చి భానుమూర్తి గాంగుగోల-అల్లరి. అమ్మాయిలు ఒక్కరూ తిరిగి చూడరు. అసలు వినబడలేదన్నట్టు తమలో తాము మాట్లాడుకుంటారు. అసలు భానుమూర్తి గాంగు అక్కడ వున్నది గమనించనట్లు ప్రవర్తిస్తారు. రెండు రోజుల తర్వాత భానుమూర్తి గాంగు ఇన్సల్టు ఫీలయ్యారు. అమ్మాయిలు తమని గుర్తించేలా చెయ్యాలని నిశ్చయించుకున్నారు. భానుమూర్తి ఈ రోజు ఎలాగైనా రివార్డుగా నిశ్చయింపబడిన ఫ్రీ సినిమాని కొట్టేయాలని శపథం చేసుకున్నాడు.

*   *   *

అమ్మాయిలు సుధ సలహా ప్రకారం అసలు అబ్బాయి లక్కడ లేనట్టే ప్రవర్తించసాగారు. కాని వారం రోజులు వరసగా కృత్రిమంగా ప్రవర్తించడం వాళ్ళకే విసుగెత్తింది. సుధకి బాగా వురెక్కించారు. నీ ధైర్యం ఏమయింది. వాళ్ళనలా చూస్తూ వూరుకోవడమేనా అని. సుధకి ఇట్టే కోపం వచ్చేస్తుంది. ఆ కోపంలో ప్రామిస్ చేసేసింది. ఆ రోజుతో ఆ భానుమూర్తి విషయం తేల్చేస్తానన్నది.

*   *   *

సుధ కారు పార్కుచేసి దిగింది. తన వైపు డోరు లాక్ చేసింది. ఆ అమ్మాయిలూ మిగతా డోర్స్ లాక్‌చేసి దిగారు యిసకలోకి నడిచారంతా అటూ యిటూ చూస్తూ. ప్రక్క కారు బానెట్ మీద కూర్చున్న భానుమూర్తి నోరు విప్పాడు.

"హల్లో" అన్నాడు.

"లవ్ యుహ( అయె కిస్ లియే ?" పక్కన స్నేహితుడు.

"అ పొడుగమ్మాయి రమ్మంది. ఇస్ లియే" భానుమూర్తి.

అమ్మాయిలు సుధ సైగలని పాటించి నిశ్శబ్దం వహించారు.

భానుమూర్తి రెండో ప్రయత్నంచేశాడు బానెట్ దిగి అమ్మాయిలకి కొంచెందూరంలో నడుస్తూ.

స్నేహితులు "మేరే లియే అతే హై షామ్" అని పాడారు. "షామ్ కాదు సుధ" అన్నాడు భానుమూర్తి. అతని ఊహ ప్రకారం తన పేరితనికెలా తెలిసిందీ అన్న ఆశ్చర్యంతో తిరిగి చూడాలి సుధ— కాని సుధ తిరిగి చూడలేదుకదా విన్నట్టు కూడా లేదు.

"బేబీ ఐ లవ్ యూ" పాడాడు భానుమూర్తి. రెస్పాన్స్ రాలేదు-సముద్రతీరం వచ్చేసింది.

ఇసకలో అమ్మాయిలు సర్దుకుని కూర్చున్నారు-పెద్ద సర్కిల్‌లో.

*   *   *

భానుమూర్తి గాంగు పక్కనే కూర్చున్నారు.

గొంతు సవరించుకున్నాడు. భానుమూర్తి "అయామో వాట్ షల్ఐ డూ - టెల్ మి వాట్ టు డూ. అయామో వాట్ షల్ఐ డూ ఐయామ్ మాడ్ ఆఫ్టర్ యూ" అని పాడారు స్నేహితులు కోరస్ అందుకున్నారు. "అయామో" అని అరిచారు.

"సుధా వాట్ షల్ఐ డూ?" అన్నాడు భానుమూర్తి. ప్రేమగా, మృదువుగా ఈ ట్రిక్ పని చెయ్యాలి అనుకున్నాడు.

*   *   *

సుధ లేచి నిలబడింది. "మిస్టర్ భానుమూర్తీ" పిలిచింది. భానుమూర్తి ఆశ్చర్య

పాయాడు. తలతిప్పి చూసిన శ్రీ సినిమా తానే పలకరించింది తప్పకుండా వాసి పాపాడు!

లేచి దగ్గరకు నడిచాడు.... సుధ తన గాంగుకి కొంచెం దూరంగా నడిచింది. భానుమూర్తి అనుసరించాడు. ఈ పిల్ల తనని ప్రేమిస్తోందా?

సుధ తన భావ రహితమైన కళ్ళతో కొంచెం నవ్వించింది. ఆ వ్యంగ్యమైన చిరునవ్వు భానుమూర్తికి ప్రేమపూరితంగా తోచకపోయినా, గ్రీన్ సిగ్నలనిపించింది.

* * *

“ఇంకోసారి ఆ పాట పాడతారా?”

భానుమూర్తి ఆమె కోరికని శిరసావహించాడు. మళ్ళీ పాడాడు. “అయామె వాట్ షలైదూ – ఐ యామ్ మాడ్ ఆఫ్టర్ యూ” అని.

సుధ చిరునవ్వు నవ్వింది. “మీ పిచ్చి నేను పోగొడతాను” అంది. భానుమూర్తి ఏం జరుగుతుందో గ్రహించే లోపల ఆమె నున్నటి తెల్లటి చేయి పాము కాటేసినంత స్పీడులో భానుమూర్తి చెంప ఛెళ్ళుమనిపించింది!

* * *

భానుమూర్తి తల తిరిగిపోయింది. కాని మెదడు అర్జంటుగా పని చేసింది. ఇప్పుడు– “కుసుమ కోమల హస్తంతో కొట్టినా నొప్పి లేదు” లాంటి డైలాగు వేసి ఆ చేతిని ధైర్యం చేసి ముద్దెట్టుకునే త్రేవడో ప్రదర్శించాలా లేక రెండో చెంపను చూపించాలా? రెండు ప్లానులనీ కలిపి, అర


మజాగా, హుషారుగా, కసిగా యవ్వనాన్ని జుర్రుకోండి!

కసిగా దూకవలసి వచ్చినప్పుడు చచ్చుబడిపోయి ఊరుకుంటారా ?
మీ కోసం కాసుకున్న యవ్వనాన్ని జుర్రుకోండి. మీరు మాత్రం ఎందుకు వయసు కోవాలి ? వేలునొక్కితే చాలు వెండి పూత గల మెరిసే బిళ్ళలు.
నేటి టానిక్ రసగుళికలు. కాలం చేజారినా, మీరు బేజారు కాకండి.
ఎడతెరిపిలేకుండా, శక్తితో, నిండుగా యవ్వనంతో తులకండి.

శక్తివంతమైన జీవనానికి

ఒకాసా

హార్మో-ఫార్మా లిమిటెడ్
లండన్-బెర్లిన్ వారి ఉత్పత్తి

(పురుషుల కోసం వెండి పూత గల బిళ్ళలు)
పేరెన్నికగన్న అన్ని మందుల దుకాణాల్లోనూ దొరుకుతుంది.

OKASA CO. PVT. LTD.
12K Gunbow Street,
P.B.No.396, Bombay-400001



క్షణంలో సుధని తప్పు చేసినట్టు ఫీలయేలా చేసే పథకం తయారుచేసింది భానుమూర్తి మెదడు. దాంతో ఈ అమ్మాయి కాళ్ళ మీద పడి క్షమాపణ చెప్పుకుంటుంది అనుకున్నాడు.

సుధ అతన్ని కొట్టిన రెండోక్షణం, చిర్నవ్వు నవ్వుతూ భానుమూర్తి అన్నాడు "థాంక్యూ వెరీమచ్ సుధా. నీ స్పర్శతో నా ఎడమ చెంప పవిత్రమైంది-అదే భాగ్యం నా కుడి చెంపకి కలిగిస్తావా ప్లీజ్—"

* * *

భానుమూర్తికి బాగా (అనుభవం మీద) తెలుసు రెండో చెంపను చూపించి, విషాద మైన చిరునవ్వుతో కొట్టమంటే అమ్మాయిలు సిగ్గుపడిపోయి, గిల్టీగా ఫీలయిపోయి సారీలు చెప్పేసుకుంటారు- ఈ పొడుగమ్మాయి యింతే. ఆ ధైర్యంతోనే ఆ డైలాగేశాడు-అంతేకాదు- వీపు తనే తట్టుకుని-ఫ్రీ సినిమాతోపాటు అందమైన అమ్మాయితో డేట్ కూడా దొరుకుతుందని భరోసా యిచ్చుకున్నాడు.

* * *

సుధా యిదే రెస్పాన్స్ వస్తుందని ఊహించింది. భానుమూర్తి ఆ డైలాగు చెప్పిన అరక్షణంలో "మీరింతగా అడుగుతుంటే కాదంటానా? ఇంతకంటే నా కానందమిచ్చేదేమీ లేదు" అంటూ రెండో చెంప ఛెళ్ళుమనిపించింది!

* * *

ఈసారి భానుమూర్తికి కుసుమకోమల హస్తంలా తోచలేదు. అప్రయత్నంగా చెంప పట్టుకుని, ఒకడుగు వెనక్కి వేశాడు. అతను మనసులో అనుకున్న మాటలనే సుధ వెటకారంగా పైకి అంది "డామిట్" కథ అడ్డం తిరిగిందికదూ?"

వెనక స్నేహితులు ఆశ్చర్యం ప్రకటిస్తూ-"అరే బాప్" "పిల్లా పిడుగా ?" "వాహ్వా-" లాంటి చెత్త డైలాగులేస్తూ భానుమూర్తికి తమ ఉనికి గుర్తించేలా చేసినందుకు - ఫ్రీ సినిమా అక్కర్లేదనిపించింది. భూమి రెండుగా చీలి తను సీతమ్మ వారిలా - దిగిపోగలిగితే బాగుంటుందనిపించింది.

* * *

సుధ నవ్వుకుంది. తనలాగ రెండో సారి తన చేతి బలం చూపిస్తుందనుకోలేదు - పాపం!

"పిచ్చి కుదిరిందనుకుంటాను?" అబ్బాయిలకి తనని సింహస్వప్నం చేసిన కంఠంతో తీక్షణంగా అడిగింది.

భానుమూర్తికి తనో ఈగో దోమో అయితే బాగుండుననిపించింది. నోటిమాట యిపుడిపుడే రాదు కాబట్టి తలాడించాడు.

సుధ ఇంకా వ్యంగ్యంగా అంది. "మళ్ళీ పిచ్చి తిరగబడితే తప్పకుండా నా దగ్గరకి రండి. నేను నయం చేస్తాను. చాలా సులభంగా."

భానుమూర్తి మళ్ళీ తలూపాడు. నోరిప్పి "ఆ అవకాశం రాదులెండి" అన్నాడు చిన్నగా.

"గుడ్ పథ్యంకింద అమ్మాయిలనిక అల్లరి చెయ్యనని పట్టేసుకోండి." సుధ వెటకారంగా అంది.

భానుమూర్తి మొహంతెలుపునుంచి ఎరుపుకి ఎరుపునుంచి నలుపుకి మారింది. వెనక్కి తిరిగాడు.

సుధ మాటలు అతన్ని వెనకనుంచి తరిమాయి. "పిచ్చి ఏ మాత్రం తిరగబెట్టినా, నన్ను గుర్తుంచుకుంటారుగా. రోజూ యిక్కడికే వస్తాను...."

"కమ్‌బాక్-మై లవ్...." పాట మొదలెట్టిందేగాని పొంగుకు వస్తున్న నవ్వు అప్పటికి బయటపడి, అక్కడే వతికిలబడి నవ్వడం మొదలెట్టింది సుధ. ★

